# అయిజ మండల కేంద్రంలో సబ్ రిజిష్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు

## అయిజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ





అలంపూర్ మార్చి 26 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ పట్టణ రెవెన్యూ కార్యాలయం దగ్గర బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అయిజలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఒక్కరోజు దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ గతంలో 2020లో సబ్ రిజిష్టర్ కార్యాలయం ఉండేదని, దానిని అధికారులు తరలించడంతో చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎక్కడలేని విధంగా అయిజలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ గాని, పొలాలు గాని రిజిస్ట్రేషన్ ఎక్కువగా అయ్యేవి. ఇంత పెద్ద రెవిన్యూ మండలం కలిగిన అయిజ ప్రాంతం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కడా లేదున్నారు. అలాంటి రిజిస్టర్ కార్యాలయాన్ని అధికారులు ఎందుకు తరలించారో అర్థం కావడం లేదని, గతంలో ఉన్నట్టుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. గద్వాల తర్వాత ఐజా ప్రాంతం చాలా పెద్దదని 60 నుంచి 70 గ్రామాలు ఐజ మండలానికి వస్తున్నారు. పలు మండలాలకు అయిజ పట్టణం ఒక దిక్సూచిలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. 2026 లో నియోజకవర్గ పునర్విభజనలో అయిజ ఖచ్చితంగా నియోజక వర్గం అవుతుందని తెలిపారు. గతంలో లాగా సబ్ రిజిష్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని, స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, స్థానిక ఎంపీ చొరవ చూపాలని లేని పక్షంలో ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిజ పట్టణ కేంద్రానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బలిగేర శివారెడ్డి, మండల అధ్యక్షులు నాగరాజు, చెనుగొని పల్లి శ్రీను, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్ షేన్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వడ్డేపల్లి నరసింహులు, వీరయ్య ఆచారి, రామకృష్ణ, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి లో ప్రజా సమస్యలపై గళమెత్తిన

## ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



అలంపూర్ మార్చి 26 (వుదయం ప్రతినిధి) శాసన మండలిలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బుధవారం ప్రజా సమస్యలపై గలమెత్తారు. అల్లంపూర్ నియోజకవర్గం లో రైతులు ఎక్కువగా ఉన్నారని వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్నారని ఆయన శాసన మండలి దృష్టికి తీసుకువచ్చారు. అయితే రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని, 12 గ్రామాలు పైగా ప్రజలు దీన్ని వ్యతిరేకిస్తున్న కూడా అనుమతులను రద్దు చేయడం లేదని వెంటనే ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని సభాపతికి విన్నవించారు. సంబంధిత మంత్రి దీనిపై చొరవ తీసుకోవాలని కోరారు. మంత్రి సీతక్కని ఉద్దేశిస్తూ మా దగ్గర అందరూ రైతులే ఉన్నారమ్మ వారి కడుపు కొట్టకండమ్మ అని రైతుల తరఫున ఫ్యాక్టరీ రద్దు నినాదాన్ని వినిపించారు. జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకి కూడా ఈ సమస్య తెలుసని ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్టరీ నిర్మాణం జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అవసరమైతే ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాఖా కొడంగల్ లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫ్యాక్టరీ వల్ల భూగర్భ జలాలు కలుషితమై, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, ఇలాంటి ఫ్యాక్టరీ వల్ల ఇప్పటికే నియోజకవర్గంలో సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామాలు ఉన్నాయని శాసన మండలి దృష్టి కి తీసుకువచ్చారు. మున్సిపాలిటీలు ఏర్పాటు చేసే క్రమంలో మున్సిపాలిటీ కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామ పంచాయతీలను తీసుకువచ్చి అందులో కలిపేశారని, దానివల్ల ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ ల్లో సర్పంచులు లేక పంచాయతీ సెక్రటరీలతో పాలన నడుస్తుండగా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని వాటిని పట్టించుకునేందుకు సర్పంచులు లేకపోవడం వల్ల, నిర్వహణ లేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయని, కాబట్టి సర్పంచ్ ఎన్నికలు జరపాలని దానివల్ల కేంద్రం నుంచి నిధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## – జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా



హనుమకొండ, మార్చి 26(వుదయం జిల్లా ప్రతినిధి) : మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమాలు పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృత ప్రచారం చేపట్టేందుకు క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ అప్పయ్య, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను, అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన

## జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





అలంపూర్ మార్చి 26 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను, ఉత్తనూరు ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని, పరీక్షా సమయం లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విద్యా శాఖ అధికారులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహణ ఉండాలని ఆదేశించారు.అలాగే పరీక్షా కేంద్రాల లోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని , దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. అయిజ పోలీస్ స్టేషన్ సందర్శన 10 వ తరగతి కేంద్రాలను సందర్శించి పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ అయిజ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను, సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. అందులో భాగంగా సిబ్బంది తో మాట్లాడుతూ వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అన్నీ రకాల విధుల పట్ల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, గ్రామాలలో ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. ఫిర్యాదు దారులతో గౌరవం తో మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణం లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్పివై మోగిలయ్య, శాంతి నగర్ సీఐ టాటా బాబు, ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న నిత్య సాయి డాక్టర్ హేమా రఘు


## 14 సంవత్సరాల చిన్నారికి అవని హాస్పిటల్ లో ఉచిత ఆపరేషన్...





మెట్ పల్లి మార్చి 25 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన బంద్ర రాధ ధర్మరాజు దంపతుల కూతురు భవ్యశ్రీ 14 సంవత్సరాల పాపకు చాతిలో కనితి ఏర్పడడంతో గత కొంత కాలంగా చాలా ఇబ్బంది పడడంతో పాప తల్లిదండ్రులు హాస్పిటల్లో చూపించగా చేతిలో కనితి పెరుగుతుందని ఆపరేషన్ చేయాలని ఆపరేషన్ చేయించడానికి 50 నుండి 80 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలపగా వారి వద్ద అంతా స్తోమత లేకపోవడంతో పాప పరిస్థితి ఏమవుతుందోనని అయోమయంలో పడ్డారు ఆ చిన్నారి పడుతున్న బాధను చూస్తూ ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితులు ఉన్న దంపతులకు విషయం తెలుసుకున్న నిత్య సాయి ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ హేమ రఘు స్పందించి చిన్నారికి ఏమి కాదని తాము తమ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తామని చెప్పి మానవత్వాన్ని చాటుకున్నారు చెప్పిన విధంగానే బుధవారం అవని ఆసుపత్రి హైదరాబాదులో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి ఆ పేద కుటుంబానికి అండగా నిలిచారు అంత మంచి మనసున్న డాక్టర్ రఘు హేమ దంపతులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు విషయం తెలుసుకున్న మెట్ పల్లి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు డాక్టర్ రఘు హేమని అభినందించారు

# మల్ల గూడెంకు చెందిన యువకుడు హరిబాబు ఆత్మహత్య.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 26 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి చెందిన రెడ్డబోయిన హరిబాబు ఎలియాస్ అభి 19 ఆత్మహత్య చేసుకున్న విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. ఏఎస్ఐ మైసయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 21వ తేదీన రెడ్డబోయిన హరిబాబు ఇంటి నుండి వెళ్లిపోగా,

హరిబాబు తండ్రి మల్లేశం గ్రామస్తులు వెతకగా జాడ తెలియకపోవడంతో 24వ, తేదీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ మైసయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు

. కాగా బుధవారం ఉదయం ఊరి పొలిమేరలోని మొల్లగుట్ట వద్ద వేప చెట్టుకు తాడుతో హరిబాబు ఉరేసుకున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలుపగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మైసయ్య చెప్పారు.

# లలితకళా సమితి అధ్యక్షులు గా గోధుర్ మురళి...

## ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్య...





మెట్ పల్లి మార్చి 26 (వుదయం విలేకరి) లలితకళా సమితి నూతన అధ్యక్షులుగా గోధుర్ మురళి ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం లలిత కళా సమితి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రస్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్ లలిత కళా సమితి కన్వీనర్ అండ్ న్యాయ సలహాదారులు జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి లు ప్రకటించారు నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా మట్టెల గంగాధర్ ఉపాధ్యక్షులుగా తిరుక్కోవేల లక్ష్మణస్వామి దేశిరాజు అంజయ్య బండారి గంగారాం కోశాధికారిగా తంగళ్లపల్లి నవీన్ కుమార్ సహాయ కార్యదర్శులుగా మహేందర్ సొప్పరి శ్రీనివాస్ జగదీశ్వర్ మర్రి భాస్కర్ సలహాదారులుగా సౌడాల కమలాకర్ మాన్కల గంగాధర్ అందె మారుతి ఇల్లేందుల అరుణ్ కుమార్ పరాంకుశం నర్సయ్య నాట్యాచార్యులుగా భూపతి గౌడ్ పిన్నంశెట్టి మధు బండి చంద్రశేఖర్ అనిల్ మీడియా ఇంచార్జ్ లు గా ఎలిగేటి కృష్ణ గంగా శ్రీనివాస్ సంజీవ్ దుంపేట స్వామిగౌడ్ తరి రాజశేఖర్ కార్యవర్గ సభ్యులుగా రాజారామ్ యస్ ఏ రాజు పిఎల్ రెడ్డి ఎండి షాబీర్ ఎం విజయ్ దినేష్ నాగభూషణ్ బండి రవి బి భూమయ్య లను ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు

# సమైక్యత కు ప్రతీకలు ఇఫ్తార్ విందులు...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్






జగిత్యాల మార్చి 26 (వుదయం ప్రతినిధి) మత సామరస్యానికి ప్రతీకలుగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు మంగళవారం ఇఫ్తార్ సమయంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి వకీల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో సమాజంలో ఒకరినొకరు గౌరవించుకునే స్ఫూర్తిని సహనం సహాయ సహకారాలను పెంపొందించే గొప్ప సమయమని పేర్కొన్నారు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఇఫ్తార్ విందుల వంటి కార్యక్రమాలు సామాజిక సమైక్యతకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కలెక్టరేట్ పరిపాలన అధికారి హకీమ్ రెవెన్యూ ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి వకీల్ టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి పెన్షనర్స్ సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఏవో తఫజుల్ హుస్సేన్ వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు ఇతర అధికారులు ఉద్యోగులు పెన్షనర్లు సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు

# డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రారంభం...

## డిఈఈటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ...

జగిత్యాల మార్చి 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ప్రారంభించింది రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ సంస్థలో నిరంతరం ఉద్యోగాల కల్పన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన డిఈఈటి అంతర్జాల వేదికను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తేదీ 4 12 2024న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభించారు ఈ అంతర్జాల వేదికలో నిరుద్యోగులు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా నమోదు చేసుకోవచ్చు డిఈఈటి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ఉద్యోగార్దుల ప్రాథమిక సమాచారంతోపాటు విద్యార్హతలు నైపుణ్యాలు మొదలగు మౌలిక సమాచారంతో తమ ప్రొఫైల్ పూర్తి చేయవలసి ఉంటుంది మీరు పూర్తి చేసిన రిజిస్ట్రేషన్ వివరాలు ఆధారంగా మీ వ్యక్తిగత రెజ్యూమ్ ను అందిస్తుంది దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు విద్యార్హతలు నివాస ప్రాంతా మొదలగు ప్రాధాన్యతల ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని అందిస్తుంది ఈ అంత చాలా వేదికలో మాన్యుఫాక్చరింగ్ ఐటి ఫార్మా అగ్రికల్చర్ మొదలగు అనేక రంగాలకు సంబంధించి నా ప్రైవేట్ సంస్థల యాజమానులు ఉద్యోగదారులు నమోదు చేసుకొని వారికి కావలసిన నైపుణ్యాలు అనుభవం అర్హతలను తెలియజేస్తూ ఉద్యోగాలను ప్రకటిస్తారు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ డేట్ డిజిటల్ ప్లాట్ఫామ్ ఉద్యోగులను ఉద్యోగదారులను కలుపుతూ వీరిద్దరి మధ్య ఒక ప్రధాన వారధిగా పనిచేస్తుంది అదే విధంగా నిరుద్యోగ యువత తమ ఆశించిన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు వివిధ నైపుణ్య శిక్షణ సంస్థల కోర్సులు సమాచారం అందిస్తుంది ప్రస్తుతం చదువుతున్న ఐఐటి పాలిటెక్నిక్ డిగ్రీ విద్యార్థులకు కావలసిన ఇంటర్న్షిప్ చదువు పూర్తయిన విద్యార్థులకు కావలసిన అప్రెంటీసెషిప్ మా సమాచారం కూడా అందిస్తుంది తెలంగాణ రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ రంగంలో నిరంతర ఉద్యోగ కల్పన లక్ష్యంగా ప్రారంభించిన ఈ డిఈఈటి లో వెంటనే నమోదు చేసుకున్నట్లయితే మీ నైపుణ్యాలకు మీ విద్యార్హతలకు సరిపోయే ఉద్యోగాలను వెంటనే పొందవచ్చు ఈ డిఈఈటి ఆప్ సేవలను పొందడానికి ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులకు https:/play.google.com/store/apps/details?IdRcom.tsdeet&pcampaignidRweb_share% ×b˜þH• $“jîÖ>·<‘sÁT\T %https://apps.Apple.com/in/app/deet-Telangana-job-portal/id1630082012?PlatformRiPhone ýñ<‘ %DEET official website qT dŸ+<Š]ô+#á+& https://deet telangana.gov.in)

# వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

## ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల నమోదును పెంచాలి

### డి ఎం హెచ్ ఓ పుట్టా శ్రీనివాస్





చిట్యాల మార్చి 26(వుదయం ప్రతినిధి)బీ గర్భిణీ స్త్రీల ప్రసూతి లను ప్రైవేటు హాస్పిటల్ లో తగ్గించి ప్రభుత్వ ఆసుపత్రిలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ పుట్టా శ్రీనివాస్ అన్నారు. బుధవారం నాడు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్,టూర్ డైరీ,మందుల రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్,మాత్రలు నిలువచేసే గదిని,రక్త పరీక్షలు జరిపే గది,ప్రసూతి గది లను పరిశీలించి పలు సూచనలు చేశారు,అలాగే ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన రోగుల తో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం ఆస్పత్రి అన్ని విభాగాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆస్పత్రిలో అందిస్తున్న సేవల గురించి తెలుసుకుని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను నమోదు పెంచాలని ప్రజలకు ఎల్లవేళలా వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి ఉబ్బు నరసింహ,చక్రవర్తి,సూపర్వైజర్లు శ్యామల,లక్ష్మి,ఫార్మసిస్ట్ సూపర్వైజర్ వీరారెడ్డి,స్టాఫ్ నర్సులు ప్రసన్న కుమారి, ఫార్మసిస్టులు హేమ,వరలక్ష్మి,త్రివేణి ఎంఎల్ హెచ్పీ డాక్టర్ లక్ష్మి,ల్యాబ్ టెక్నీషియన్స్ పద్మావతి,ఏఎన్ఎమ్స్, ఆశా లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

## 28 కలెక్టరేట్ ముందు ధర్నా



నల్గొండ మార్చి 26(వుదయం ప్రతినిధి): పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం 42 వార్డు గొల్లగూడెంలో పట్టణ పేదల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రకారం సంవత్సరానికి 12000 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిందని అన్నారు అది నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలకు మాత్రమే ఇస్తామనడం సిగ్గుచేటు గ్రామీణ ప్రాంతాల్లో భూములు లేక యాంత్రికరణ పెరిగిన తర్వాత వ్యవసాయ పనులు లేక జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వచ్చి అద్దె ఇండ్లలో ఉంటూ అడ్డాల మీద కూలీలుగా జీవిస్తున్న పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు అంటూ సంక్షేమ పథకాలను వాగ్దానం చేసి అమలు చేయలేక పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పున సమీక్షించి పట్టణ పేదలకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా నిధుల కేటాయింపు జరగాలని డిమాండ్ చేశారు. మార్చి బడ్జెట్ సమావేశాల్లో పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడం, ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పట్టణ పేదల కు సంక్షేమ పథకాల అమలు కోసం 28న జరుగు జిల్లా కలెక్టరేట్ మహాధర్నా లో పట్టణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యురాలు పేర్ల ఎల్లమ్మ సిఐటియు పట్టణ నాయకులు గద్దల శ్యాం కుమార్ పట్టణ పేదలు సభ్యులు తీగల జయమ్మ, కత్తుల సరోజిని, చింతకోటేశ్వరి, షేక్ సాఫీయా, రూపాని దుర్గమ్మ, పేర్ల లక్ష్మి, మణెమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఏపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బడి బాట



చిట్యాల మార్చి 26(వుదయం ప్రతినిధి)బీ నల్గొండ జిల్లా, చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం సబిహ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బడిఈడు వయస్సు గల బాలబాలికలను వచ్చే విద్యా సంవత్సరం 2025-26 పాఠశాలలో చేర్పించుటకు ఇల్లు ఇల్లు తిరిగి తల్లితండ్రులను కలిసి బడిఈడు పిల్లలను బడికి పంపాలని పాఠశాలలో చేరిన విద్యార్థులకి మంచి విద్యని అందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సబిహ,అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్మన్ శ్రీమతి వలిగొండ సునీత, పంచాయతీ సెక్రటరీ మల్లేష్, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రా రెడ్డి, నర్సయ్య, వహీద్, లీలావతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


# పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

## 28 కలెక్టరేట్ ముందు ధర్నా

నల్గొండ మార్చి 26(వుదయం ప్రతినిధి): పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం 42 వార్డు గొల్లగూడెంలో పట్టణ పేదల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రకారం సంవత్సరానికి 12000 ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిందని అన్నారు అది నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ కూలీలకు మాత్రమే ఇస్తామనడం సిగ్గుచేటు గ్రామీణ ప్రాంతాల్లో భూములు లేక యాంత్రికరణ పెరిగిన తర్వాత వ్యవసాయ పనులు లేక జీవనోపాధి కోసం పట్టణాలకు వలస వచ్చి అద్దె ఇండ్లలో ఉంటూ అడ్డాల మీద కూలీలుగా జీవిస్తున్న పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు అంటూ సంక్షేమ పథకాలను వాగ్దానం చేసి అమలు చేయలేక పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పున సమీక్షించి పట్టణ పేదలకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా నిధుల కేటాయింపు జరగాలని డిమాండ్ చేశారు. మార్చి బడ్జెట్ సమావేశాల్లో పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడం, ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పట్టణ పేదల కు సంక్షేమ పథకాల అమలు కోసం 28న జరుగు జిల్లా కలెక్టరేట్ మహాధర్నా లో పట్టణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యురాలు పేర్ల ఎల్లమ్మ సిఐటియు పట్టణ నాయకులు గద్దల శ్యాం కుమార్ పట్టణ పేదలు సభ్యులు తీగల జయమ్మ, కత్తుల సరోజిని, చింతకోటేశ్వరి, షేక్ సాఫీయా, రూపాని దుర్గమ్మ, పేర్ల లక్ష్మి, మణెమ్మ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



వరంగల్ మార్చి26 ( వుదయం ప్రతినిధి ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ శివనగర్ చెందిన వడ్నాల శృతి – సంతోష్ దంపతుల కుమారుడు వడ్నాల ధ్రువన్ పుట్టిన రోజు సందర్భంగా వడ్నాల శృతి – సంతోష్ దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్

ఉన్న చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్నాల శృతి – సంతోష్ వంగర ప్రియాంక – రాజు వర్షిత్ అక్షర ప్రసాద్ నాగరాణి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ అలువల పృథ్వీ ఉప్పరపల్లి రాజ్ కుమార్ మునిగాల రాంప్రసాద్ ఊరటి రవికుమార్ సృజన జ్యోతి భావన బిటుకూరి యాకయ్య పాలకుర్తి విష్ణు ఎస్.కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) యాద రవి కుమార్ చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మండల భూపాల్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# మూల్యాంకన కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

## డిఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ మార్చి 26(వుదయం ప్రతినిధి)పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం, కోడింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించి, ప్రతి జవాబుపత్రాన్ని జాగ్రత్తగా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జిల్లాకు చేరిన పదో తరగతి జవాబు పత్రాలను ఈనెల 27వ తేదీ నుండి కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కోడింగ్ అధికారులు, సహాయ కోడింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో డీఈఓ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ....మూల్యాంకనం ప్రారంభించే కన్నా ముందు నిర్వహించే కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా సజావుగా నిర్వహించాలని డిఇఓ సూచించారు. జవాబుపత్రాలపై ఉన్న ఓఎంఆర్ షీట్స్ (విద్యార్థి వివరాలు)ను తీసివేసి, కోడింగ్ చేసి, మూల్యాంకనం అనంతరం ఆ విద్యార్థి వివరాలను జవాబు పత్రాలపై ఉంచే ప్రక్రియనే అత్యంత కీలకమైనదని, కోడింగ్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు అత్యంత నిబద్ధతతో పనిచేయాలని డిఇఓ సూచించారు.

ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. అంతకుముందు పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు కోడింగ్ ప్రక్రియపై శిక్షణను అందించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన పదవ తరగతి జవాబు పత్రాలను భద్రపరిచిన గదిలో పదో తరగతి జవాబు పత్రాల బెండలను డీఈవో పరిశీలించారు.

ఈ శిక్షణ తరగతుల్లో ఏసీ రాజశేఖర్ రావు, చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య, యాదగిరి, సహాయ కోడింగ్ అధికారులు లత, నాగరాజ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు

# పాలకుల వినాశనకర విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతులు

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




వరంగల్ మార్చి 26 ( వుదయం ప్రతినిధి ) :పాలకుల వినాశకర విధానాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి అనేక అవస్థలు పడుతున్నారని అఖిలభారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా రైతాంగ అమరులకు నివాళి అర్పించారు. అనంతరం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయరంగాన్ని రైతులను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందిస్తూ కార్పోరేట్ పెట్టుబడుదారు శక్తులకు ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. ఈ క్రమంలో పంటల ఉత్పత్తి ఖర్చులను పెంచి మార్కెట్ వ్యవస్థను పూర్తిగా వ్యాపారులకు మధ్య దళారులకు వదిలివేసిందని ప్రభుత్వ జోక్యం లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి కనీస మద్దతు ధర చట్టాన్ని సాధించేందుకు రాజకీయాలకు అతీతంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాటవేయడం సరికాదన్నారు. రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని రుణమాఫీ చేస్తామని సమగ్ర పంటల బీమా రైతు బీమా వర్తింప చేస్తామని చెప్పి ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. పైగా ఢిల్లీ పంజాబ్ సరిహద్దుల్లో రైతులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతుంటే నిర్బంధం ప్రయోగించి కేసులు పెట్టి జైల్లో పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని రక్షించే విధంగా చట్టాల రూపొందించి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొని తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఏప్రిల్ 7 8 తేదీలలో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరుగుతున్నాయని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో వేలాదికరాల్లో రైతులు పంటలు కోల్పోయిన ప్రభుత్వం స్పందించకపోవడం సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే కనీసం ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున పరిహారం అందించి రైతు ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్కేఎం ఆధ్వర్యంలో ఈనెల 28న రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు రైతాంగానికి చైతన్య పరిచేందుకు కార్యకర్తలు శక్తివంతంగా కృషి చేయాలని కోరారు

. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనే కుమారస్వామి రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య జి ప్రభాకర్ రెడ్డి ఏం మానయ్య కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ కుర్ర రవీందర్ గౌడ్ తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రియల్ 1 నుండి ప్రతి పేదవారికి పోషకాలతో కూడిన నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ....జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





కోదాడ సూర్యాపేట మార్చి 36(వుదయం)రేషన్ షాప్ లలో మామిడి తోరణాలు,పూల దండలు కట్టి పండుగ వాతావరణం లో సన్నబియ్యం పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి సన్న బియ్యం పంపిణి గురించి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఏప్రియల్ 1 నుండి ప్రతి రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి చేయాలని సూచించారు. సూర్యాపేట రైతులు పండించిన వంట మిల్లులో మర ఆడించి సన్నబియ్యం ను సూర్యాపేట పేదలకి పంపిణి చేయటం చాలా సంతోషంగా ఉందని గతంలో తినడానికి ఆహారం లేక ఇతర దేశాల నుండి మనం ధాన్యాలు దిగుమతి చేసుకున్నాం కానీ నేడు మన జిల్లా నుండి 10 నుండి 15 రకాల సన్న దొడ్డు రకం వడ్లను పండించి ఇతర జిల్లాలకి, రాష్ట్రాలకి ఎగుమతి చేసే స్థాయి కి ఎదిగామని ఇది విప్లవాత్మక మార్పు అని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం పేదలందరికీ సన్నబియ్యం ఉచితంగా పంపిణి చేసి ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం ఇస్తుందని ఎట్టి పరిస్థితిల్లో సన్నబియ్యం స్థానం లో దొడ్డుబియ్యం ఇవ్వకూడదని సన్నబియ్యంలో పోషకాలతో కూడిన గులికలు ఉంటాయని అవి ప్లాస్టిక్ బియ్యం కావని ప్రజలకి డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ –పాస్ మిషన్ ద్వారా రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 6 కేజీ ల చొప్పున ఉచితంగా పంపిణి చేయాలని, తూకంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని అన్నారు. ఏప్రియల్ 1 వ తేదీనాడు జిల్లాలోని 610 షాప్ లు తప్పకుండా ఉదయం 8 గంటల నుండి బియ్యం పంపిణి ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఎస్ ఓ రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ లు, డి టి లు, రేషన్ డీలర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీపై ఆర్డీఓ సమావేశం



బెల్లంపల్లి, మార్చి 26 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులందరికీ ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఆ దిశగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని ఆర్డీఓ హరికృష్ణ తెలిపారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం సరఫరా అంశంపై బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇమ్రాన్ తో కిలిసి రేషన్ డీలర్లు అధికారులతో మాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యం పంపిణీ చేయవద్దని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అలాగే ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు.

సమావేశంలో ఏవో సుస్మా, డీటీ ప్రసాద్, ఆర్ఐ ఎజాజోద్దీన్, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు......ట్రాఫిక్ ఎస్సై మల్లేష్.



కోదాడ టౌన్ మార్చి 26(వుదయం) ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు.

జాతీయ రహదారిపై వెళ్లేటప్పుడు యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఆర్సీ డ్రైవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖయ్యూం,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలలు, హైల్త్, కార్డులు ,ఇన్సూరెన్స్ జర్నలిస్టులకు అందజేయాలి

***ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్***

***టీయూడబ్ల్యుజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య***



నిర్మల్ జిల్లా మార్చి26(వుదయం ప్రతినిధి): గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకి హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు నియోజవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని టియూడబ్ల్యూజే ఐజేయూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య అన్నారు. బుధవారం రోజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశాలు ఇవ్వాలని, నియోజవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే ఇండ్ల స్థలాలు ఇళ్లు కట్టిస్తామన్న ఎమ్మెల్యేల మాటలు కూడా నిలబెట్టుకోవాలని అన్నారు. నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మాణం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండలాలలో జర్నలిస్టులు గా పనిచేస్తు, మండలంలోని వేరువేరు గ్రామాలకు చెందిన వారై ఉంటారని, అందరికీ ఒకే దగ్గరగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇళ్లల్లో ఒకటి రెండు గృహాలను జర్నలిస్టుకు అందజేయడం ప్రజా ప్రతినిధులకు అధికారులకు పెద్ద సమస్య కాకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి సొంత గ్రామాలలో జర్నలిస్టు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి కచ్చితంగా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై స్థానిక ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో చర్చించి ఇళ్లస్థలాల పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జర్నలిస్టు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చ విధంగా కృషి చేయాలన్నారు.

# స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, మార్చి26 (వుదయం ప్రతినిధి) రహదారి ప్రమాదాలు, తలసేమియా, గర్భిణులు, అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల కల్వరి చర్చ్లో ప్రవీణ్ షారోన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, ఫౌండేషన్ ప్రతినిధి షారోన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర సమయాలలో రక్తం కావలసిన వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, ఒకరి ప్రాణాలు కాపాడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు తమ రక్తాన్ని ఇవ్వాలని, శరీరంలో నూతన రక్తం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలో చేపట్టిన అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా నిరంతర త్రాగునీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంక్లు, పైప్లైన్ లీకేజీల మరమ్మత్తు పనులను వేగవంతం పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష నిర్వహణలో భాగంగా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 4వ పరీక్ష గణితం రోజున 9 వేల 198 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 178 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 90 మంది హాజరు కావలసి ఉండగా 79 మంది హాజరయ్యారని, మొత్తంగా 99.67 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాలస్వామి కి ఉగాది పురస్కార అవార్డు.



మరికల్ మండల మార్చి26(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ కే బాలస్వామి గారికి విశ్వ వామ నామ ఉగాది పురస్కరించుకొని మిత్రవమా ప్రధానోపాధ్యాయుడు ప్రముఖ కవి వారికి ఉగాది పురస్కారం 2025 మహబూబ్నగర్ భారత స్కాట్ అండ్ గైడ్స్ అసోసియేషన్ భవనంలో తెలంగాణ మహిళా సాహిత్య సంస్కృతిక సమస్త అదేవిధంగా ప్రమీల శక్తిపీఠం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అవార్డు పురస్కారాన్ని అందజేశారు డాక్టర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే బాలస్వామి రచించిన సామో సెల్ఫీ పద్య కావ్యం ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మానస చెన్నప్ప చేతుల మీదుగా గ్రంథ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీమతి చుక్కయ్య పల్లి శ్రీదేవి సమస్త ప్రధాన కార్యదర్శి మేకల అనురాధ పాల్గొన్నారు

# సూర్యాపేట ఇన్చార్జి డిఎస్పీగా శ్రీధర్ రెడ్డి

కోదాడ సూర్యాపేట మార్చి 26(వుదయం) మిర్యాల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నేత మెంచు చక్రయ్య గౌడ్ హత్య ఘటన లో నిర్లక్ష్యం గా వ్యవహరించిన సూర్యాపేట డిఎస్పీ రవి కుమార్ పై రాష్ట్ర అడిషనల్ డి జి పి వేటు వేశారు. బుధవారం రవిని హైదరాబాద్ డిజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట ఇంచార్జి డిఎస్పీ గా కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఆర్డీఓ



బెల్లంపల్లి, మార్చి26 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను బుధవారం ఆర్డీఓ హరికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నకిలీ పత్తివిత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన ధరలకే విత్తనాలు ఎరువులు విక్రయించాలని రైతులు కొనుగోలు చేసిన వెంటనే రశీదులు ఇవ్వలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా షాపులు నిర్వహించాలని యజమానులకుసూచిం చారు. ఆర్డీఓ వెంట తహశీల్దార్ ఇమ్రాన్, వ్యవసాయ అధికారి సుస్మా, డిటీ ప్రసాద్, ఎస్ఐ కిరణ్ కుమార్, ఆర్ఐ ఎజాజోద్దీన్ ఉన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



లక్షెట్టిపేట, మార్చి 26 (వుదయం ప్రతినిధి) : ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలు, ట్రేడర్స్ లలో నిల్వలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. రసీదు లేకుండా అమ్మితే చర్యలు తప్పవు అన్నారు. ఈ తనిఖీల్లో సీఐ అల్లం నరేందర్, తహసిల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# అలంపూర్ ఆలయాల హుండీ లెక్కింపు



అలంపూర్ మార్చి 26 (వుదయం ప్రతినిధి)శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయము నందు 26.03.2025 బుధ వారము నాడు హుండీ లెక్కింపు వేశారు. 106 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు నందు శ్రీ అమ్మవారి హుండీ ద్వారా రూ.60,76,562-00, శ్రీ స్వామి వారి హుండీ ద్వారా రూ.11,79,888-00, అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 38,889-00 మొత్తం కలిపి రూ.72,95,339-00 ఆదాయం వచ్చినది.

విదేశీ కరెన్సీ - యు ఎస్ డాలర్స్ -14, మలేసియా రింగిట్ -7, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ రైల్ -1, వచ్చినవి. మిశ్రమ బంగారు 56 గ్రాములు, మిశ్రమ వెండి 222 గ్రాములు వచ్చినది. ఈ హుండీ లెక్కింపు సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ, మహబూబ్ నగర్ మధనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జి. వెంకటేశ్వర్లు, ఆలయ అర్చక, సిబ్బంది, భక్తులు, గద్వాల్, వనపర్తి, కొత్తకోట, కర్నూలుకు చెందిన వివిధ సేవా సంస్థల వారు పాల్గొన్నారు



ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ ఢిల్లీలో కలిసిన డిసిసి అధ్యక్షులు మరికల్ మండల కేంద్రంలోని బుధవారం పేట డిసిసి జిల్లా అధ్యక్షులు ఢిల్లీలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారిని 121 మీటింగ్లో కలిసిన జిల్లా డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి గారు నారాయణపేట జిల్లాలలో రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని నూటికి నూరు శాతం గెలిపిస్తామని ఆయన అన్నారు ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్క ఆయన అన్నారు

# కోదాడ బాపూజీ గ్రంథాలయం ఎదుట బీఈడీ అభ్యర్థుల ఆందోళన......పదోన్నతులు కుదించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని డిమాండ్



కోదాడ టౌన్ మార్చి 26(వుదయం) ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బిఈడి అభ్యర్థుల నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణ పరిధిలోని బాపూజి శాఖ గ్రంథాలయం ఎదుట బుధవారం పదోన్నతుల ప్రక్రియకు వ్యతిరేకంగా అభ్యర్థులు నిరసనకు దిగారు. సీనియర్ ఎస్జీటీ టీచర్లకు 70శాతం మేరా పదోన్నతులు కల్పించడంతో బీఈడి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. టీచర్ పోస్టుల ఖాళీలాల్లో 30 శాతం మాత్రమే నేరుగా భర్తీ చేసన్తా, 70 శాతం ఖాళీలు పదోన్నతులు కల్పిస్తుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా 70 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపుతున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. పదోన్నతుల అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులు రాంబాబు, శ్రీను, సందీప్, నరేష్, శోభ, సారిక, సుమ, తులసి, రమేష్ శ్రీరాములు, శ్రీకాంత్, రామారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ్యానికి తీరని లోటు - నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ శ్రావణ్ కుమాం




కోదాడ, మార్చి 26(వుదయం) క్రైస్తవ ప్రబోధకుడు, గ్రంథాల పరిశోధకుడిగా పేరొంది హైదరాబాద్ నగర కేంద్రంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా సువార్తికుడిగా పని చేస్తున్న పగడాల ప్రవీణ్ మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో రాజమండ్రి సమీపంలో మరణించడం క్రైస్తవ లోకానికి తీరని లోటని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణ కేంద్రంలో ప్రధాన కూడలి వై.జంక్షన్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇది మతఛాందసవాదులు చేసిన కుట్రలో భాగమేనని అన్నారు. పగడాల ప్రవీణ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. జోసఫ్, జిల్లా క్రైస్తవ మీడియా కన్వీనర్ జె జె శామ్యూల్ సన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ నాయకులు పంది తిరుపతయ్య, గుండెపొంగు రమేష్, పి. పాల్ చారి, షేక్ కొర్నేలి బాబు, రాము జెకర్యా, రామారావు, దానియేలు, శామ్యూల్ పీటర్, సైమన్, రాజేష్, ఆమోసు, గాబ్రియేలు ఆయా మండలాల క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# బాయర్ కంపెనీ డికాల్బ్ 9217 మొక్కజొన్నతో అధిక దిగుబడి .

**రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల.**




పరకాల మార్చి 26 (వుదయం ప్రతినిధి): బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న తో అధిక దిగుబడి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో అధిక దిగుబడిని ఇచ్చే బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న ప్రదర్శన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..బాయర్ కంపెనీ మొక్కజొన్న అధిక వర్షాలకు తట్టుకొని కింద పడకుండా ఉంటుందని అంతేకాకుండా ఇతర రకాల మొక్కజొన్న క్షేత్రాలతో పోల్చుకుంటే ఈ రకం మొక్కజొన్న పంట పొడవాటి కంకులతో కంకి బెరడు నిండా గింజలతో ఎరుపు రంగు గింజలతో బరువు ఎక్కువగా ఉంటాయన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ టి. అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రకం మొక్కజొన్న పంటకి తెగుళ్ళను తట్టుకునే శక్తి ఉందని విల్ టు తెగులు అనగా ఎండు తెగులు తట్టుకొని రైతులకు అధిక దిగుబడిని అందించే బాయర్ 9217 మొక్కజొన్నరకం అందుబాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైనదని అన్నారు. బాయిర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ ఛాంపియన్ పి.నారాయణ రెడ్డి, వరంగల్ జిల్లా మేనేజర్లు సతీష్, శివేష్ లు మాట్లాడుతూ సన్నని బెండు, పొడవాటి కంకి కలిగి ఉండి, బెండు కొన వరకు గింజలు ఉండి, రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. క్షేత్ర ప్రదర్శనకు 200 మంది డీలర్లు, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వరంగల్ సిసిఎం సతీష్,పరకాల సి సి ఎం శివేష్, పలువురు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానం

**ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ల సేవా కార్యక్రమాలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, మార్చి26 (వుదయం ప్రతినిధి)ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానం అని ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్లు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మేలు చేస్తూనే గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ ఏడాది కూడామెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసించారు. బుధవారం బెల్లంపల్లి కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించి, ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్తం దొరకక తలసీమియా, సికిల్ సెల్ రోగులతో పాటు అనేక మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటారని అలాంటి వేళలో రక్తం ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ వారు 2016 నుంచి అనేకసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించిన బెల్లంపల్లి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న తలసీమియా, సికిల్ సెల్ రోగులకు ప్రాణదాతలుగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఆసుపత్రి, నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తాం పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రవీణ్-షారోన్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ తెలిపారు. అంతేకాకుండా పేదల ఆకలి తీర్చేందుకు నిత్య అన్నదాన కార్యక్రమం కూడా ప్రారంభిస్తామన్నారు. గత 20 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య శిబిరాలు, నిత్య అన్నదానం, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ, బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. ఇప్పటివరకు వందలాది యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశామని వివరించారు. రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో పి. హరికృష్ణ, ఏసీపీ ఏ. రవికుమార్, మాజీ జెడ్పీటీసీ కార్కూరి రాంచందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

# నాసిరకం నిర్మాణాలు..

- లక్షలలో ప్రజాధనం వృధా ...
- అధికారుల పర్యవేక్షణ శూన్యం..





భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 26 (వుదయం ప్రతినిధి)ప్రజల ఎన్నో ఏళ్ల ఎదురుచూపులు మురికి కాలువలు లేక గతంలో వర్షాకాలం వస్తే చాలు ఆ ప్రాంతమంతా నీట మునిగి చెరువును తలపించే విషయం అందరికీ తెలిసిందే రహదారిపై మొత్తం నీరు చేరి ప్రజల ఇళ్లల్లోకి సైతం నీరు ప్రవేశించి ఇంట్లో ఉన్న సామాగ్రి మరియు తినడానికి తెచ్చుకున్న బియ్యం కూడా పాడైపోయిన దాఖలాలు ఉన్నాయి. వర్షపు నీటిలో విష సర్పాలు, తేళ్లు మరియు నీటి నిల్వ మూలంగా అనేక దోమలు వాటి వల్ల వచ్చే అనారోగ్యాలు వంటి అనేక సమస్యలను ఎదుర్కొని ప్రజలు చాలా ఇబ్బందులు పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు ఇవన్నీ సమస్యల నుంచి సైడ్ కాలువలు వస్తే మాకు ఆ సమస్యలు ఉండవని అనుకుంటున్న తరుణంలోనే కాలువలు మంజూరు కాగా ప్రజల సంతోషం వెలుపడ్డాయి నాసిరకం నిర్మాణాలతో నాణ్యత లేకుండా మురికి కాలువల నిర్మాణాన్ని చేపడుతున్నారని మళ్లీ కొన్నాళ్లకి గతంలో పడిన ఇబ్బందులే పడవలసి వస్తుందేమోనని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు .ఏదో ఒక వాగులో మట్టితో కూడిన నాసిరకం ఇసుకను వాడుతూ నాణ్యతలేని కట్టడాన్ని నిర్మిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి.

50 లక్షల వ్యాయంతో కూడిన కట్టడాలు "అంత ఉరిమి ఇంతేనా కురిసేది" అన్న రీతిలో వ్యాయానికి తగ్గ నాణ్యత లేదని ప్రజలు నుంచి విమర్శలు వెలువెత్తుతున్నాయి అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పర్సంటేజ్ లకు కక్కుర్తి పడి వారు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుందని ప్రజల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి వివరాల్లోకి వెళ్తే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 12వ నెంబర్ వార్డు లో జరుగుతున్న మురికి కాలువల నిర్మాణం 50 లక్షల వ్యాయాంతో కాంట్రాక్టర్ కి అప్పగించారని అన్నారు. మురికి కాలువల నిర్మాణానికి చుట్టుపక్కల ఏదో చోట కాలువలో మట్టితో కూడిన ఇసుక లాంటి దాన్ని మురికి కాలువల నిర్మాణానికి నాణ్యతలేని కట్టడాలు చేపడుతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు . ఇంత జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నామమాత్రపు నిర్మాణాలు చేపడుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ప్రజలు సొమ్ము లక్షల రూపాయల డబ్బులు వెచ్చించి మురికి కాలువల నిర్మాణాన్ని చేపడుతున్నప్పటికీ అక్కడ జరిగే నిర్మాణాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని ప్రజలకు అందేలా చూడవలసిన అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం తో నిర్మాణం పూర్తి అయిన కాలువలు నాణ్యత లోపంతో పెచ్చులు పెచ్చులుగా ఊడిపోవడం కొన్నాళ్లకి మళ్లీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకుంటుందేమోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నాణ్యతలేని మురికి కాలువల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల కోరుకుంటున్నారు.

**కొత్తగూడెం మున్సిపల్, "డి ఈ".....వివరణ**

రామవరం 12వ నెంబర్ వార్డ్ లో జరుగుతున్న మురికి కాలువ నిర్మాణం పై వుదయం ప్రతినిధి మున్సిపల్ "డి ఈ" ని వివరణ కోరగా గోదావరి ఇసుక వచ్చేది ఇప్పుడు రావట్లేదు అయినా అందుబాటులో ఉన్న ఏ వాగులో ఇసుక తో నైనా నిర్మాణాలు చేపట్టమని కలెక్టరే అన్నారని కొత్తగూడెం మున్సిపల్ "డి ఈ "అన్నారు. వాగులో నుంచి ఇసుక తీయాలన్నా రెవెన్యూ అధికారి అనుమతులు ఉండాలి కదా అని వుదయం ప్రతినిధి అడగగా రెవెన్యూ అధికారి అనుమతులు ఉంటేనే మంచి ఇసుక అవుతుందా లేకపోతే కాదా అని ఎటకార ధోరణిలో సమాధానం ఇచ్చారు

# అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు

**ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహ నిర్మాణానికి భూమి పూజ**
**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



వెల్దండ మార్చి 26 (వు దయం ప్రతినిధి) అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహ నిర్మాణానికి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులందరికీ మంజూరు చేస్తారని ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని గత పది సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా వెళ్తున్న సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చుతారని కల్వకుర్తి ప్రాంతాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,, పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , పర్వత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాజశేఖర్, రషీద్, హమీద్, పుల్లయ్య, నారాయణ, ఎర్ర శీను, శంకర్ నాయక్, లక్ష్మయ్య , తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు



నాగర్ కర్నూల్ మార్చి 26(వుదయం ప్రతినిధి) శ్రీ హేమంత్ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ హేమంత్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వారు మజెదే ఆమెనా మదరసా లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ , డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని, సర్వమత సారాంశం ఒక్కటేనని మనుషులంతా సోదర భావంతో ఉన్నప్పుడే విలువలు పెరుగుతాయని అన్నారు. ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా కఠోరమైన ఉపవాస దీక్షను చేపట్టడం ద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ మెరుగుపడుతుందని అన్నారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం మత పెద్దలకు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలను అందజేసి ముస్లిం సోదరులతో దీక్షను విరమింప చేశారు .

ఇమామ్ ఇర్షాద్ ఆలం, మొహమ్మద్ రఫీ యుద్దీన్, మొహమ్మద్ అబ్దుల్ అలీమ్, యూసుఫ్, సమద్, ముస్తాక్ అహ్మద్, డాక్టర్ చంద్రపాల్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కల్లూరుగూడెంలో మా ఇంటి మణిదీపం



సత్తుపల్లి మార్చి 26 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు మా ఇంటి మణిదీపం కార్యక్రమం సిడిపిఓ కనకదుర్గ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెలలో జన్మించిన ఆడపిల్లల తల్లిదండ్రులకు సన్మానించి ప్రశంస పత్రం అందజేసి స్వీట్ బాక్స్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజా రామ్ సూపర్వైజర్ భవాని అంగన్వాడీ టీచర్లు పద్మ శాలిని వీర వెంకమ్మ రమాదేవి ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి



మార్చి 26 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని మందలపల్లి గ్రామపంచాయతీ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు ను జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి సందర్శించడం జరిగింది. కూలీలు ఏంతపని చేస్తే వారికి 300 రూపాయల కూలి వస్తుందో వారికి వివరించడం జరిగింది . అదే విధముగా ఈ నెల 31 వరకు మండలం లోని ఇంటి పన్నులు మొత్తం వసూలు చేసి సంబంధిత గ్రామపంచాయతీ పద్దుకు ఎస్, టి, ఓ, లో, జమ చేయాలి అని ఆయన పంచాయతీ కార్యదర్శులు ను అదేశించనైనది. ఇట్టి విషయం లో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. డిపిఓ వెంట ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీ ఓ రామారావు , మందలపల్లి కార్యదర్శి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరికి కుట్టుకోతలేని వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్..



నాగర్ కర్నూల్ మార్చి 26(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో బుధవారం నాడు పురుషులకు నిర్వహించే కుటుంబ నియంత్రణ ఎలాంటి కుట్టు కోత లేకుండా సుశిక్షితులైన ప్రత్యేక వైద్య నిపుణలచే నో స్కాల్పల్ వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ జిల్లా కు చెందిన ఒకరికి బుధవారం నాడు ఆపరేషన్ నిర్వహించినట్లు ప్రభుత్వ సాధరణ ఆస్పత్రి మెడికల్ సూపరిటెంట్ ఆర్. రఘు తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సి. హనుమంతరావు మాట్లాడుతూ వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పురుషులు చేసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని, తన సంసార జీవితంలో యధావిధిగా కొనసాగించవచ్చని అన్నారు.కరీంనగర్, సిద్దిపేట్,నిజామాబాద్ ప్రాంతాలలో ఎక్కువగా పురుషలే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకుంటారని అన్నారు. ఈ ప్రాంతంలో కూడా అవసరమైన వారు ఆపరేషన్ చేసుకొనుటకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్, నర్సింగ్ ఆఫీసర్లు ప్రియాంక కిరణ్ మన్మోహన్ రెడ్డి హెల్ప్ డెస్క్ ఇన్చార్జి ఆరోగ్య కార్యకర్త టీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ



కల్వకుర్తి మార్చి 26 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బీచని బాలకృష్ణ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు . సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన రైస్ మిల్ అసోసియేషన్ సమావేశంలో ఎన్నుకున్న బీచని బాలకృష్ణను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ నాయకులతో కలిసి రైస్ మిల్లర్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, తోపాటు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు

# మంగోలుకు చేరుకున్న కోటి తలంబ్రాల సేకరణ బృందం





కొండపాక మార్చి26(వుదయం ప్రతినిధి): సీతారాముల కళ్యాణం లో గోటితో వలిచిన తలంబ్రాలను వాడడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి భద్రాచలంలో జరగనున్న సీతారాముల కళ్యాణానికి వడ్లను గోటితో వలచి 250 కిలోల తలంబ్రాలను అందించాలనే సంకల్పంతో గజ్వేల్ కు చెందిన శ్రీరామ కోటి భక్త సమాజం ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరుగుతూ తలంబ్రాల సేకరణకు పూనుకుంది. బుధవారం కుకునూర్ పల్లి మండలం మంగోలు గ్రామానికి బుధవారం చేరుకున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తోపాటు భక్త బృందాన్ని మంగోలు గ్రామస్తులు మేళా తాళాలు,భాజ భజంత్రిలతో, రామనామ స్మరణ చేస్తూ భక్తిశ్రద్ధలతో ఎదుర్కొని పురవీధుల నుండి గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నడుమ సుమారు 300 మంది భక్తులు గోటితో తలంబ్రాలను వలిచి సంస్థకు అందించారు. ఈ సందర్భంగా రామరాజు భక్తులతో రామనామ స్మరణ చేయిస్తూ భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి జెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడకండ్ల పవన్ కుమార్ శర్మ, ఆలయ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన గజ్వేల్ ఆత్మ కమిటీ



కొండపాక మార్చి26(వుదయం ప్రతినిధి): నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటైన ఆత్మ కమిటీ బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో కమిటీ చైర్మన్గా బయ్యారం మల్లారెడ్డి, డైరెక్టర్లుగా 25 మంది ప్రమాణ స్వీకారం చేసారు. ఇందులో భాగంగా కొండపాక మండలం లోని జప్తి నాచారం గ్రామానికి చెందిన పబ్బోజు వీరబ్రహ్మం , మర్పడగా గ్రామానికి చెందిన ఆకారంసరోజ,కొండపాకకుచెందినదుంపలపల్లి శ్రవణ్ లకు డైరెక్టర్లు గా అవకాశం లభించింది. ప్రమాణ స్వీకార అనంతరం వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రైతులకు అందాల్సిన సబ్సిడీలు కావచ్చు, వ్యవసాయ అనుబంధ ప్రోత్సాహకాలుగావచ్చు సరైన పద్ధతిలో అందేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. అధికారంలో లేనప్పుడు పార్టీ పట్ల అంకుటిత భావంతో కష్టపడి పని చేసినందుకు, మమ్మల్ని గుర్తించి ఈ పదవులు అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్యులు కొండ సురేఖ, దామోదర్ రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లాఅధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు.

# రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ



కల్వకుర్తి మార్చి 26 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బీచని బాలకృష్ణ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు . సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన రైస్ మిల్ అసోసియేషన్ సమావేశంలో ఎన్నుకున్న బీచని బాలకృష్ణను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ నాయకులతో కలిసి రైస్ మిల్లర్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, తోపాటు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు

# గుండాల దేవాలయ ముఖద్వార నిర్మాణదాతకు కు ఘన సన్మానం

**బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి**



వెల్దండ మార్చి 26 (వు దయం ప్రతినిధి (ప్రతినిధి) దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వార నిర్మాణ దాత నిర్మాణ దాత చిలువేరు రామస్వామి గౌడ్ ను బుధవారం వెల్దండలో నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర బిజెపి నేత తల్లోజు ఆచారి రామస్వామి గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు బిజెపి నాయకులు ఎన్నం శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి రామస్వామి, విష్ణు గౌడ్, దేవేందర్ రెడ్డి, కొండల్